# 2024 సంవత్సరానికి ప్రవేశ ప్రకటన – "బాలురకు మరియు బాలికలకు"

**వృషామణి ఫౌండేషన్,** పదవ తరగతిలో ఉత్తమ స్థాయి ప్రతిభ కనబరచి, నాయకత్వ లక్షణాలు కలిగిన విద్యార్థులను తమ సంస్థలోకి తీసుకుని, వారికి ఉచితంగా ఉన్నత చదువులు చెప్పించి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనే సత్సంకల్పంతో, గత 17 సంవత్సరాలుగా పని చేస్తోంది.

ఈ సంస్థ "**ది లీడర్‌షిప్ స్కూల్** "అనే తన విభాగం ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం కూడా అర్హులైన విద్యార్థులను ఎంపిక చెయ్యాలనే ఉద్దేశ్యంతో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం.

***వృషామణి ఫౌండేషన్ వారు ఈ సంవత్సరం కూడా MEC (CA Foundation), CEC మరియు Polytechnic చదువు విద్యార్థులను మాత్రమే ఆహ్వానించుచున్నారు కావున పదవ తరగతి చదువుచున్న ప్రతిబావంతులైన పేద విద్యార్థులు దరఖాస్తులు పంపవచ్చును.***

**డౌనులోడులు:** కింది డాక్యుమెంట్లను డౌనులోడు చేసుకుని, ముద్రించి, పూర్తి చేసి, మాకు పంపించండి.

దరఖాస్తు ఫారము

ప్రశ్నాపత్రము

నీ గురించిన వ్యాసం

***గమనిక:*** **ఈ సంవత్సరం కూడా ఇంటర్మీడియేట్ పూర్తి చేసే విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చును. వారు డిగ్రీ పూర్తి చేసి LAW కానీ, C.A. చదువుటకు కానీ లేక CIVILS చేద్దాం అనుకునే విద్యార్థులు కు డిగ్రీ పూర్తి చేయుటకు సహాయం చేయబడుతుంది . దీనికి ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం. ఇంటర్మీడిట్ లో 85% ఆ పైన వున్న విద్యార్థిని ,విద్యార్థులు మాత్రమే దరఖాస్తులు పంపవచ్చు**

**విద్యార్థుల కనీసార్హతలు:**

ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు మాత్రమే ఈ ప్రవేశానికి అర్హులు

1. ఏడవ తరగతి నుండి ఏటా చక్కని ప్రతిభను కనబరుస్తూన్న విద్యార్థులు, పదవ తరగతిలో ప్రీపబ్లిక్ పరీక్షల వరకు అన్ని పరీక్షలలోను కనీసం 90 శాతం మార్కులు వచ్చిన విద్యార్థులు అర్హులు.
2. ఆర్థికంగా బాగా వెనుకబడి ఉన్నవారు మాత్రమే అర్హులు.
3. సామాజిక స్పృహ, సామాజిక సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలి.

**విద్యార్థులను ఎంపిక చేసే విధానం కింది విధంగా ఉంటుంది:**

1. పై అర్హతలు కలిగిన విద్యార్థిని,విద్యార్థులు మా సంస్థలో ప్రవేశానికి కిందివిధంగా దరఖాస్తు చేసుకోవాలి. "**ఇక్కడ**" అంటూ కింద ఇవ్వబడిన లింకులను మీ మౌసుతో నొక్కి సంబంధిత డాక్యుమెంటును డౌనులోడు చేసుకోవచ్చు. ఈ లింకులనే మీ సౌకర్యార్థం పైనున్న పెట్టెలో కూడా ఇచ్చాము. అవీ ఇవీ రెండూ ఒకటే కాబట్టి రెండు చోట్లా లింకులను నొక్కనవసరం లేదు.
    1. ఇక్కడ నొక్కి దరఖాస్తు ఫారమును డౌనులోడు చేసుకుని, ముద్రించి, పూర్తి చెయ్యాలి. ఈ దరఖాస్తు ఫారముపై మీ ప్రిన్సిపాలు లేదా ప్రధానోపాధ్యాయుని సంతకం తప్పనిసరి. దరఖాస్తు ఫారము మీద ఒక ఫోటోను అంటించాలి.
    2. ఇక్కడ నొక్కి పరీక్షాపత్రాన్ని డౌనులోడు చేసుకుని, ముద్రించుకుని, సమాధానాలు రాయాలి.

3. ఇక్కడ నొక్కి **"నీ గురించి"** వ్యాసాల డాక్యుమెంటును డౌనులోడు చేసుకోండి. అందులో సూచించిన 4 అంశాలపై కనీసం 10 వాక్యాలకు తగ్గకుండా మీ స్వంత ఆలోచనలను రాయాలి. మీ ఆలోచనలను ఉన్నదున్నట్లుగా తెలుసుకోవడంపైనే మాకు అసక్తి ఉన్నది గానీ, మీరు సరైన ధోరణిలో ఆలోచిస్తున్నారా లేదా అనేది నిర్ణయించేందుకు కాదు.

2. పైన చెప్పిన మూడు పత్రాలను తయారుచేసాక, వాటిని కలిపి పిన్ను చేసి, కింద చూపిన అడ్రసుకు పోస్టు చెయ్యాలి.
3. పై సమాధానాల్లోంచి మేము 50 మంది విద్యార్థులను ఎంపిక చేసి, రెండవ అంచె పరీక్ష, ఇంటర్వ్యూలకు పిలుస్తాము.
4. రెండవ అంచె పరీక్ష, ఇంటర్వ్యూ ఒకేరోజున హైదరాబాదులోని మా కార్యాలయంలో జరుగుతాయి.
5. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియేటులోనే కాక, వారి ఉన్నత విద్యకు కూడా వృషామణి ఫౌండేషన్ సహాయం చేస్తుంది.

## దరఖాస్తు ఫారములు + పరీక్ష జవాబు పత్రాలు మాకు చేరవలసిన చివరి తేదీ: 15-03-2024

## రెండవ అంచె పరీక్ష/ఇంటర్వ్యూ: **హైదరాబాదులో** తేదీ: 13-04-2024


Vrushamani Foundation

*C/O.Y.Jagan Mohanarao*

*Flat No.201, CBR Monte Carlo Apartment,*

*Kottaguda'X'Roads,Kondapur*

*Hyderabad - 500 084.*

ఫోన్లు: నాగమల్లేశ్వరరావు: 93920 65019 (మరిన్ని వివరాల కోసం ఈ నంబరుకు ఫోను చెయ్యండి)

Web: www.theleadershipschool.in

Email: admissions@theleadershipschool.in